1-4Pg3exHMNWJQERVP.qxd:1-4Pg3exHMNWJQERVP.qxd 1/1/02 7:25 AM Page 1



# ఎపిసిపిడిసిఎల్, నెడ్ క్యాప్ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష

**సచివాలయం,మార్చి 31,ప్రభాతవార్త :** ఏపిసిపిడిసీఎల్,నెడ్ క్యాప్ అధికారులతో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు.పీఎం సూర్యఘర్,ఆర్డీఎస్ఎస్,అగ్రికల్చర్ కనెక్షన్లు,లో ఓల్టేజ్ సమస్యలపై చర్చించారు.ఎస్సీ,ఎస్టీలకు ఉచితంగా పీఎం సూర్యఘర్ అమలు చేస్తున్నామన్నారు.అధికారుల సమన్వయంతో మంజూరు చేసిన 6లక్షల కనెక్షన్లు పూర్తి చేయాలని సూచించారు.నాణ్యతను దృష్టిలో పెట్టుకొని సూర్యఘర్ పనులు పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సోలార్ ప్యానెల్స్ వినియోగంపై వినియోగదారులకు అవగాహన కల్పించాలి ఆర్డీఎస్ఎస్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశించారు.పీఎం కుసుమ్ పనులను వేగవంతం చేయాలని అధికా రులకు మంత్రి గొట్టిపాటి ఆదేశం.భూ కేటాయింపులపై కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించిన మంత్రి గొట్టిపాటి.సీపీడీసీఎల్ పరిధిలో పెండింగ్‌లో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేయాలి,ప్రతి నియోజకవర్గంలో ఒక గ్రామాన్ని "మోడల్ సోలార్ విలేజ్" గా తీర్చిదిద్దాలి. గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలను అరికట్టాలని అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో లో ఓల్టేజ్ సమస్యలు లేకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు.లో ఓల్టేజ్ ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించిన అధికారులు.90శాతానికి వినియోగదారుల సంతృప్తి స్థాయిని పెంచాలని అధికారులు మంత్రి ఆదేశించారు.

## నందిగామలో వారంపాటు మాంసం విక్రయాలపై నిషేధం

**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వారంపాటు మాంసం విక్రయాలు నిషేధించారు. పట్టణ శివారుల్లో చందాపురం గ్రామంలో డయేరియా ప్రబలుతున్న దృష్ట్యా మున్సిపల్ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. హోటళ్లు, చికెన్ షాపులు, కర్రి పాయింట్లలో మాంసం విక్రయాలు నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. నందిగామలో కోడి, మేక, గొర్రె, చేపలు విక్రయాలు చేయరాదని ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 8 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని మున్సిపల్ కమిషనర్ లోవరాజు తెలిపారు.నందిగామతో సహా జిల్లాలో అనేక ప్రాంతాల్లో అతి విరోచనాలు, అజీర్ణతతో కూడిన సమస్యలు ఎదురవుతున్నాయి.దాదాపు జిల్లాల్లోని ప్రభుత్వ ఆస్పత్రులు,ప్రైవేటు వైద్యాలయాల్లో ఈ వ్యాధి లక్షణాలతో ఇబ్బంది పడుతూ చికిత్స పొందుతున్న వారు అధికంగా ఉన్నారు.

# తిరుమల సమాచారం

## 'బంగారురథం'పై మలయప్ప ఉత్సవర్లు



**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** వేసవితాపం నుండి ఉపశమనం కల్పిస్తూ శేషాచలంలో నిర్వహిస్తున్న సాలకట్ల వసంతోత్సవాల్లో రెండవరోజు మంగళవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవర్లు శ్రీదేవిభూదేవిసమేతుడై మలయప్ప బంగారురథంపై భక్తులకు దర్శనమిచ్చాడు. ఉదయం వేళ స్వర్ణరథోత్సం ఒక విశిష్టమైన వాహనం. స్వర్ణమయమైన రథం ఆలయం వద్ద నుండిబయలుదేరుతుంది.ఉదయం శ్రీదేవి భూదేవి మలయప్పస్వామివారిని అర్చకులు విశేషాభరణాలతో అలంకరించారు. విశేషించి దాసభక్తుల నృత్యాలు ఆకర్షణీయంగా కనువిందుచేశాయి. భగవంతుడు శైల్య,సుగ్రీవ, మేఘ,పుష్ప, పలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన రథమెక్కి విహరించాడు. దారుకుడు ఆయన సారధి. ఈ రథంమీద పయనిస్తూన్న మలయప్పను దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతులయ్యారు. స్వర్ణరథాన్ని మహిళా భక్తులు లాగారు. మోక్షం సిద్ధిస్తుందని భక్తుల విశ్వాసం.స్వర్ణరథోత్సవంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర,టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంప తులు, ఆలయ డిప్యూటీ ఇఒలోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, మహిళా ఉద్యోగులు, శ్రీవారిసేవకులు, అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు.

## రాష్ట్రం సుసంపన్నంగా ఉండాలి

### - తిరుమలేశుని దర్శించుకున్న గవర్నర్ నజీర్



శ్రీవారి చిత్రపటం గవర్నర్‌కు బహుకరిస్తున్న టిటిడి అధికారులు

**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సుసంపన్నంగా ఉండాలని, అన్ని రంగాల్లో అభివృద్ధిచెందాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ తెలిపారు. వసంతోత్సవాల వేళ శ్రీవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.మంగళవారం ఉదయం నైవేద్యవిరామ సమయంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయం వద్దకు చేరుకున్నారు. మహద్వారం వద్ద టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మురళీకృష్ణ,ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన గవర్నర్ ఆనందనిలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.దర్శనానంతరం ఇఒ రవిచంద్ర, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వామివారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. గవర్నర్ వెంట శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వింగ్ వివిఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్ ఉన్నారు.

## మలయప్పకు వసంతోత్సవ స్నపన తిరుమంజనం

**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని వసంతోత్సవ మండపంలో శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలలో రెండవరోజు మంగళవారం శ్రీదేవి భూదేవి సమేతంగా మలయప్పస్వామికి స్నపన తిరుమంజనం వైభవంగా జరిపించారు. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్లు సాయంత్రం అక్కడినుండి బయల్దేరి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి దంపతులు, డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ,ఆలయ పేష్కార్ రామకృష్ణ,అర్చకులు పాల్గొన్నారు.శ్రీవారి ఆలయంలో వసంతోత్సవాల కారణంగా నేడు జరగాల్సిన పౌర్ణమి గరుడసేవను టిటిడి రద్దు చేసింది. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా శ్రీవారికి గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే.

## ఇంకా కొనసాగుతున్న గ్యాస్ ఇబ్బందులు

### - హోటళ్ల మూసివేతతో అన్నప్రసాదాలపై ఒత్తిడి
### - రోజుకు 2లక్షలమంది భక్తుల తాకిడి



**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై వంటగ్యాస్ ప్రభావం తీవ్రంగా ఉంది. పశ్చిమాసియాలో యుద్ధం ప్రభావంతో గ్యాస్‌నిల్వలు,సరఫరా ఆగిపోయింది. ఈ నేపధ్యంలో నిత్యం లక్షమంది యాత్రికులతో రద్దీగా ఉండే తిరుమలలో గ్యాస్ కొరత తీవ్ర ప్రభావం చూపుతోంది. సిలిండర్లు అందుబాటులో లేకపోవడంతో కొండపైన దాదాపు సగానికి పైగా హోటళ్లు ,ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు మూతపడ్డాయి. ఇక చేసేది లేక సామాన్యభక్తులేగాక సంపన్న భక్తులు కూడా టిటిడి నిర్వహిస్తున్న ఉచిత అన్నప్రసాదంపై ఆధారపడక తప్పడంలేదు. ప్రతిరోజూ 1.20లక్షలమంది వరకు భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించేవారని, గత ఇరవైరోజులుగా ఈ సంఖ్య గణనీయంగా పెరిగి రోజుకు రెండు లక్షలమంది వరకు భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తున్నట్లు టిటిడి అంచనా వేసింది. గత నెలతో పోలిస్తే ఇప్పటికే అదనంగా లక్ష మందికి పైగా భక్తులు అన్నప్రసాదం స్వీకరించినట్లు సమాచారం. అన్నప్రసాదం భవనంలో రోజుకు సుమారు 6 టన్నుల వరకు గ్యాస్ వినియోగం ఉంది. హోటళ్ల మూసివేతతో అన్నప్రసాదాలపై ఒత్తిడి గణనీయంగా పెరిగినట్లు తెలుస్తోంది. తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా,శుచిగా అందిస్తున్న ఎస్వీఅన్నప్రసాదం భవనంలో భక్తుల తాకిడి విపరీతంగా పెరిగింది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నప్రసాదాలు అన్నం,సాంబారు, చక్కెరపొంగలి, కర్రీ, రసం, మజ్జిగతోబాటు మసాలవడ వడ్డిస్తున్నారు. ఇదే మెనూనే రాత్రి అన్నప్రసాదాలు వడ్డిస్తున్నారు. తిరుమలలో ప్రస్తుతం భక్తులకు ఒక్కరోజు అన్నప్రసాదం వితరణ చేయడానికి 44లక్షలరూపాయలు వ్యయం అవుతోంది.భక్తుల సంఖ్య పెరగడంతో ఈ వ్యయం కూడా పెరిగే అవకాశం ఉంది. తిరుమలలో టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్‌కు 2,400కోట్ల రూపాయలు విరాళాలు ఉన్నాయి.

### వర్ధమాన మహావీరుడి జయంతి శుభాకాంక్షలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** జైనమతాన్ని పునరుద్ధరించిన వర్ధమాన మహా వీరుని జయంతి సందర్భంగా ప్రజలందరికీ ముఖ్య మంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. అహింస, సత్యం అనే మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరిం చాలన్న మహా వీరుని బోధనల స్ఫూర్తిని అందు కుందామని శాంతి యుత సమాజాన్ని నిర్మించు కుందామని పిలుపు నిచ్చారు.

# నేడే ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం

### సర్వాంగ సుందరంగా ముస్తాబైన కోదండ రామాలయం



సీతారాముల కల్యాణానికి ముస్తాబైన ఒంటిమిట్ట

**రాజంపేట, మార్చి 31 ప్రభాతవార్త:** ఆంధ్ర అయోధ్య కడప జిల్లాలోని ఒంటిమిట్ట కోదండ రామాలయం సీ తా రా ము ల కళ్యాణానికి సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. కిలోమీటర్ల పొడవున రామాలయం నుంచి సీతారాముల కళ్యాణ వేదికకొరకు రంగురంగుల విద్యుత్ అలంకరణతో తిరుమల తిరుపతి దేవస్థానం ఏకశిలా నగరి ఇల వైకుంఠంగా తీర్చిదిద్దింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరఫున నేడు సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. పున్నమి రాత్రి దేశంలోనే పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం సీతారాముల కళ్యాణం జరిగే ఏకైక పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట. సీతారాముల కళ్యాణ వేదికను చూస్తే కళ్ళు మిరుమిట్లు కలిగేలా రంగు రంగుల విద్యుత్ అలంకరణలు భక్తులను కనువిందు చేస్తున్నాయి. రాత్రి 6:30 నుంచి 8:30 వరకు సీతారాముల కళ్యాణ క్రతువు జరుగుతుంది. ఇదిలా ఉండగా మంగళవారం ఉదయంమోహిని అలంకారంలో పల్లకిపై పురవీధులలో విహరించి కోదండరాముడు భక్తులకు కనువిందు చేశారు. రాత్రి తనకిష్టమైన గరుడసేవపై శ్రీరామచంద్రుడు కనులారా భక్తజనాన్ని వీక్షి స్తూ పురవీధులలో ఊరేగారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో పాటు ఒంటిమిట్ట గ్రామ ప్రజలు శ్రీరామచంద్ర ప్రభు కృపా కటాక్షల వీక్షణల కోసం హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అడుగడుగునా భక్తిశ్రద్ధలతో స్వామిని నమస్కరిస్తూ కర్పూర నీరాజనాలు అర్పించారు. ఉదయం స్వామివారు మోహిని అలంకారంలో పల్లకిపై ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ఉదయం ఈ వాహనసేవ భక్తి భావంతో వైభవంగా జరిగింది. భజన బృందాల హారతులు, కోలాటాల మధ్య స్వామివారు నాలుగు మాడవీధుల్లో విహరించారు. భక్తులు అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. వాహనసేవ అనంతరం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరాములవారి ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించారు.



మహావీరుని చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మాజీ సిఎం జగన్, మాజీ మంత్రి రోజా తదితరులు

## వైసిపి కేంద్ర కార్యాలయంలో మహావీర్ జయంతి

**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** వైసిపి కేంద్ర కార్యాలయంలో మహవీర్ జయంతి (మహవీర్ జన్మకల్యాణక్) ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. భగవాన్ మహవీర్ చిత్రపటానికి వైసిపి అధినేత జగన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ప్రబోధాలు, జీవన మార్గదర్శనం అనుసరణీయమన్నారు .ప్రతి మనిషిలో కార్యదక్షత,కారుణ్యం,అహింసా,పరుల పట్ల దయను ఆయన నేర్పించారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్కే రోజా, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, వైసిపి ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, జైన్ వెల్ఫేర్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మనోజ్ కొఠారి, కుందన్ గాంధీ (సెక్రటరీ, ఎస్ఎస్ఆర్ జేఎస్‌టీ), ప్రవీణ్ ఫొలాముతా (కరస్పాండెంట్, ఎస్ఎస్ఆర్ జేఎస్‌టీ), ప్రవీణ్ కుమార్ జైన్, మనోజ్ జైన్ పాల్గొన్నారు.


# రూ.30 లక్షలతో రెండు స్కూళ్లలో స్కిల్ ల్యాబ్‌లు

### కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు చొరవతో ఏర్పాటు
### మరిన్ని సిఎస్ఆర్ నిధుల కోసం ప్రయత్నిస్తామని హామీ



**శ్రీకాకుళం, మార్చి 31 ప్రభాతవార్త :** విద్యార్థుల చదువులకు మరిన్ని నైపుణ్యాలు అందివ్వాలనే లక్ష్యంతో కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేసిన ఒ ఆలోచన ఫలితాలను అందిస్తోంది. కేంద్ర మంత్రిగా తనకు అందుబాటులోకి వచ్చిన పరిచయాలను జిల్లా అభివృద్ధికి వినియోగిస్తున్నారు. తాజాగా పియర్సన్ ఇండియా ఎడ్యుకేషన్ సర్వీసెస్ అనే సంస్థ ప్రతినిధులు రామ్మోహన్ నాయుడుతో భేటి అవ్వడం, వారి కార్పోరేట్ సామజిక భాద్యత నిధులు జిల్లాకు వినియోగించాల్సిందిగా రామ్మోహన్ నాయుడు కోరడం.. మంగళవారం నాడు ఈ నిధుల వినియోగంకు సంబంధించి శ్రీకాకుళం కలెక్టరేట్ కార్యాలయం నుండి పరిపాలనా ఆమోదం రావడం చకచకా జరిగిపోయాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం పియర్సన్ ఇండియా ఎడ్యుకేషన్ సర్వీసెస్ సంస్థ నుండి సి.ఎస్.ఆర్ నిధులు 30 లక్షల రూపాయలు వచ్చాయని వీటిని శ్రీకాకుళం నగరంలోని ఎన్.టి.ఆర్ మున్సిపల్ హైస్కూల్‌తో పాటు, నిమ్మాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లలో స్కిల్ ల్యాబ్‌లను ఏర్పాటు చెయ్యాలని, ఒక్కో పాఠశాలలో 15 లక్షల వ్యయంతో మొత్తంగా ముప్పై లక్షలను వీటి నిర్మాణం కోసం వినియోగించాలని స్పష్టమైన ఆదేశాలను సర్వశిక్షా అభియాన్ అధికారులకు జారీ చేశారు. వీటితో పాటుగా కాగ్నో స్పేస్ అనే సంస్థ ఈ రెండు ల్యాబ్‌ల నిర్వహణ చేస్తూ విద్యార్థులకు మరిన్ని నైపుణ్యాలు తోడయ్యేలా చెయ్యాలని పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఈ రెండు పాఠశాలలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఈ స్కిల్ ల్యాబ్‌లు సేవలందించనుండగా భవిష్యత్‌లో మరిన్ని పాఠశాలలకు ఈ కాన్సెప్ట్‌ను విస్తృత పరిచే ఆలోచన చేస్తున్నట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.కాగా గతంలో శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను పరిశీలించిన రామ్మోహన్ నాయుడు ఈ పాఠశాలను తాను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ నేపధ్యంలో అక్కడ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పూర్తి స్థాయి అదనపు భవనాలు, ఇతర వసతుల కోసం నిధుల మంజూరు జరగగా నిర్మాణ దశను అవి పూర్తి చేసుకున్నాయి. తాజాగా వాటితో పాటు స్కిల్ ల్యాబ్ సౌకర్యం కూడా అందుబాటులోకి రావడం పట్ల ఇటు ఎన్టీఆర్ మున్సిపల్ స్కూల్ విద్యార్థులు, నిమ్మాడ జెడ్పి హైస్కూల్ విద్యార్థులు ధన్యవాదాలు తెలుపుతున్నారు. దొరికిన ప్రతీ అవకాశాన్ని జిల్లా అభివృద్ధి వైపు మళ్లిస్తూఉండటంలో కేంద్ర మంత్రి చొరవ పట్ల ప్రసంశలు లభిస్తున్నాయి.

## శ్రీసిటీని సందర్శించిన తైవాన్ వ్యాపార ప్రతినిధుల బృందం




**సత్యవేడు, మార్చి 31 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాల పరిశీలనలో భాగంగా తైవాన్ దేశానికి చెందిన ఐదుగురు వ్యాపార ప్రతినిధుల బృందం మంగళవారం శ్రీసిటీని సందర్శించింది. తైవాన్ నాన్-వోవెన్ ఫాబ్రిక్స్ ఇండస్ట్రీ అసోసియేషన్(టీఎన్ఎఫ్ఏ) సంస్థ ఛైర్మన్ షెల్లీ చియన్ నేతృత్వంలో విచ్చేసిన వారికి శ్రీసిటీప్రెసిడెంట్(ఆపరేషన్స్) సతీష్ కామత్ సాదర స్వాగతం పలికారు. పారిశ్రామిక పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా శ్రీసిటీ ప్రత్యేకతలను వివరిస్తూ శ్రీసిటీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్(బిజినెస్ డెవలప్‌మెంట్) బోడ్గన్ జార్జ్ సమగ్ర ప్రజంటేషన్ ఇచ్చారు. శ్రీసిటీ వ్యూహాత్మక స్థానం, వివిధ రంగాల పరిశ్రమలు, అత్యుత్తమ సామాజిక మౌలిక సదుపాయాలు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పారిశ్రామిక అనుకూల విధానాలను హైలెట్ చేశారు. అంతర్జాతీయ తయారీ రంగ పరిశ్రమలకు గమ్యస్థానంగా శ్రీసిటీ ప్రాధాన్యతను విశదీకరించారు. తైవాన్‌కు చెందిన రెచి ప్రెసిషన్ సంస్థ శ్రీసిటీలో డైకిన్‌తో కలసి ప్లాంటు ఏర్పాటు చేయడాన్ని వారి దృష్టికి తెచ్చారు. వీరి పర్యటన చాలా ప్రత్యేకమైనదిగా భావిస్తున్నామని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు.

# ఓ ప్రైవేటు బ్యాంకుకు రూ.5.28 కోట్ల టోకరా

### మాయ ఖాతాలతో మోసం చేసిన కేటుగాళ్లు

**విజయవాడ,మార్చి31,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలోని ఓ ప్రైవేట్ బ్యాంక్‌కు మాయ ఖాతాలు సృష్టించి తెలివిగా టోకరా వేసారు. ఈ బ్యాంకు చెందిన మూడు వేర్వేరు శాఖల్లో చీటింగ్ గాళ్ళు ఫేక్ పేస్లిప్‌లు, ఫేక్ ఆధార్ కార్డులు, ఫేక్ అడ్రస్ ప్రూఫ్‌లతో ఖాతాలను సృష్టించారు. తద్వారా సుమారు రూ.5 కోట్ల నిధులు కొల్లగొట్టారు. ఈ విషయాన్ని గుర్తించిన బ్యాంక్ ఉన్నతాధికారులు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. నగరంలోని ఓ ప్రైవేట్ బ్యాంక్‌కు చెందిన ఏలూరు రోడ్, గుణదల, బెంజ్ సర్కిల్ పరిధిలో ఉన్న ఆయా శాఖల్లో నకిలీ ఖాతాలు తెరిచారు కేటుగాళ్ళు. ఆ అకౌంట్లకు అనుబంధంగా క్రెడిట్ కార్డుల ద్వారా రూ.5,28,19,939 నగదు లూటీ చేసినట్టు తెలుస్తోంది. ఈ మోసాలకు పాల్పడిన దుండగులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగారు.మోసగాళ్ళు ప్రైవేట్ బ్యాంక్‌కు చెందిన ఏలూరు రోడ్, గుణదల, బెంజ్ సర్కిల్ పరిధిలో ఉన్న ఆయా శాఖల్లో నకిలీ ఖాతాలు తెరిచారు.ఆ అకౌంట్లకు అనుబంధంగా క్రెడిట్ కార్డుల ద్వారా రూ.5,28,19,939 నగదు లూటీ చేసినట్టు తెలుస్తోంది. మోసాలకు పాల్పడిన దుండగులను అరెస్ట్ చేసేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగారు.

### ఉగ్రలింకుల కేసులో నిందితులకు అయిదు రోజుల పోలీసు కస్టడీ - నేటి నుంచి విచారణ

**విజయవాడ,మార్చి 31,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఉగ్ర లింకుల కేసు నిందితులకు 5 రోజుల పోలీసు కస్టడీ విజయవాడ సీజేఎం కోర్టు అనుమతించింది. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి అయిదు రోజులపాటు షరీఫ్, దానిష్, సోహైల్, అబ్దుల్ సలాం, సైదా బేగంను పోలీసులు ప్రశ్నించనున్నారు. ఇండియాను ఇస్లామిక్ రాజ్యంగా మార్చాలనే తలంపుతో విజయవాడకు చెందిన కొందరు దేశంలో ఇతర రాష్ట్రాలకు చెందిన వారితో లింకులు పెట్టుకుని సామాజిక మాధ్యమం ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ కుట్రలను టాస్క్‌ఫోర్సు, పోలీసులు భగ్నం చేసారు.ఈ కేసులో 13మందిని నిందితులుగా గుర్తించి అరెస్ట్ చేసారు.నిందితుల్లో ఒకరు మహిళ.

BAJAJ FINANCE

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు మరియు షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/-ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్‌ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత(లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీపై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-05-26) అనకపల్లె - భార్గవి ప్లాజా; PBV8SGL16892042, 16999264, 17272453, 17338427. అనంతపుర్ - కల్యాణ్‌దుర్గ్ రోడ్; PIV9SGL16803488. అనంతపుర్ - సుభాష్ రోడ్; PGA7SGL17106326, 17260456, 17275622. బద్వేల్ - ఫోర్ రోడ్ సర్కిల్; PJU6SGL17286200. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL16920594. చిలకలూరిపేట్ - ఎస్ఆర్టీ సెంటర్; PJU5SGL15688411, 16775254, 16897937, 17004712. చీరాల - సంత బాజార్; PEJ9SGL17333923. గుంటూర్ - కొత్తపేట; P73FSGL16923493. (12-05-26) కడప - భాగ్యనగర్ కాలోనీ; PGA9SGL16796843, 17155556, 17177862. గుంతకల్ - వెజిటబుల్ మార్కెట్; PBV9SGL17179036, 17179840, 17274091. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL16769811, 16949765, 17024220, 17286531, 17288628, 17344921, 17347619, 17342702. కదిరి - ఎన్టీఆర్ సర్కిల్; PIW8SGL16784584, 16857009, 17119553, 17243686. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; PBW1SGL16931157, 17252735, 17262506. మదనపల్లె - ఎన్టీఆర్ సర్కిల్; PEG6SGL16921870, 17050807, 17091055, 17239483, 17337611. నందిగామ - మైన్ రోడ్; PLN1SGL16880727, 17132275. (13-05-26): నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PEO1SGL17263498. నరసారావుపేట్ - అరుండేల్‌పేట్; PEO2SGL14564766, 16771176, 17070893, 17113612. నర్సీపట్నం - మైన్ రోడ్; PIW7SGL17013188, 17178075. నెల్లూర్ - బీజీఎల్; PNZ6SGL16973528, 17247625. నెల్లూర్ - కనకమహల్ సెంటర్; P19ISGL17237391. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL16924261. నెల్లూర్ - వేదయపాలెం; PXB5SGL17037259, 17207039. (14-05-26) ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; PEJ8SGL15800045, 15958616, 16804344. పొన్నూర్ - బస్ స్టాండ్; PLN2SGL17060323. పులివెందుల - అంకలమ్మ పెట్ట; PMM4SGL16926686. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL16851085, 16851878, 16992124, 17188827, 17292381, 17367767. రాజమండ్రి - దేవి చౌక్; PBW3SGL17141903. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL16783574, 16962764, 17167231, 17285104. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL15624528, 17115431. (15-05-26): శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL17186040. శృంగవరపు - కోట; PBW6SGL16991523, 16992387, 17043819, 17068299, 17235068, 17288785, 17336845. సూళ్లూరుపేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL16800110, 16871834, 17115551, 17140859, 17181500, 17176920, 17263326, 17293028, 17324802, 17367783. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL17064199, 17158536, 17287703. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL16861209, 16925275, 16990671. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL16813226. విజయవాడ - అజిత్ సింగ్ నగర్; PLB9SGL16077895, 17105765, 17287828, 17378685. (18-05-26): విజయవాడ - భవానిపురం; PMB1SGL17065742. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL17215087, 17249406, 17266654, 17315019. విజయవాడ - ఏలూరు రోడ్; PMB2SGL17119368. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL16870110, 16935465, 17016497, 17019145, 17083686. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL17051474, 17050811, 17065509. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL17208852. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL16836468, 17096003, 17158003. (19-05-26): వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL16944885. వైజాగ్ - హెచ్‌బీ కాలోనీ; PI58SGL17157746, 17369309. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL17208553. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL17377630. వైజాగ్ - మధురవాడ; PI93SGL17005372, 17005902, 17264459. వైజాగ్ - మురళీనగర్; PML1SGL17225938, 17384417. వైజాగ్ - ఎన్ఏడీ జంక్షన్; PI94SGL16953662, 17024424, 17075758. (20-05-26): వైజాగ్ - పాత గాజువాక; PB47SGL16849146. వైజాగ్ - పెదగంట్యాడ; PMK9SGL16876154. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL16893770, 17044424. వైజాగ్ - పెందుర్తి; PI92SGL17131337, 17367250. వైజాగ్ - పోతిన మల్లయ్య పాలెం; POJ8SGL17013557. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL16921059, 17085696, 17270832. విజయనగరం - ఎంజీ రోడ్; PCZ4SGL16935824

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

## వైయస్ జగన్మోహన్ రెడ్డి కలిసిన మత్స్యకార నాయకుడు ఎరుపల్లి నగేష్



నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని మండలంలోని రాజయ్యపేట గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు ఏరుపల్లి నగేష్ మంగళగిరి సమీపంలో ఉన్న తాడేపల్లి క్యాంపు కార్యాల యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి మత్స్యకారుల సమస్యలతో పాటు కాలుష్యరహిత పరిశ్రమల పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నగేష్ తోపాటు ఉపమాక గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు సిద్ద బత్తుల నూకతాత కూడా జగన్ మోహన్ రెడ్డిని కలిశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలవడం పట్ల నగేష్, నూక తాత సంతోషం వ్యక్తం చేశారు.

## విజయరామరాజుపేటలో పడకేసిన పారిశుధ్యం - పట్టించుకోని అధికారులు

బుచ్చయ్యపేట, మార్చి 31, ప్రభాతవార్త



మండలంలోని మేజర్ పంచాయతీ విజయ రామరాజుపేటలో పారిశుధ్యం క్షీణించి అపరిశుధ్యం విలయతాండవం చేస్తుంది. అయినా పంచాయతీ అధికారి నిర్లక్ష్యంగా రోజులు గడిపేస్తు న్నారు. గుడి బడి నివాస ప్రాంతాలు తేడా లేకుండా గ్రామంలో అనేకచోట్ల చెత్తకుప్పలు తోపాటు వీధి గుండా ప్రవహించే పంట కాలువ పరిస్థితి మరీ అధ్వానంగా వర్ణించడానికి కూడా వీలు లేని విధంగా దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సరే సంబంధించిన పంచాయతీ శాఖ అధికారి చోద్యం చూస్తున్నారు గాని పారిశుధ్య పనులు చేపట్టడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో డ్రైనేజీల వెంబడి దోమల మందు పిచికారి చేయడం బ్లీచింగ్ చల్లడం కానీ పారిశుద్య పనుల విషయంలో కనీసం కనుచూపుమేర చేపట్టాల్సిన పనులు వెతికినా కనిపించే దాఖలాలు లేవనే చెప్పాలి. గ్రామం మధ్యలో నుండి ప్రవహించే పంట కాలువ చెత్త, వివిధ రకాల వ్యర్థాలతో కూడికపోయి దుర్గంధం వెదజల్లుతుండడంతో దోమలు పెటిరేగి పోతున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగలు ఈగల మోత రాత్రులు దోమల వాతలతో కంటిమీద కునుకు లేకుండా పోతుందని ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని పంచాయతీ అధికారులు ఇకనైనా కళ్ళు తెరిచి తమ సమస్యను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని పారిశుధ్య మెరుగుపరచమని పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎటువంటి చొరవ చూపడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధి పనులలో తేడాలు వస్తే సహించేది లేదు



కసింకోట, మార్చి 31, ప్రభాతవార్త

మండలంలోని జరుగుతున్న ఉపాధి పనులలో తేడాలు వస్తే సహించేది లేదని సోషల్ ఆడిన అధికారులు హెచ్చరించారు. మంగళవారం కసింకోట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇదివరకు జరిగిన ఉపాధి పనుల సోషల్ ఆడిట్ జరిగింది. ఈ కార్యక్రమానికి ఫైనాన్స్ మేనేజర్ రవీంద్ర, జిల్లా విజిలెన్స్ అధికారిని లలిత, అంబడ్స్ మాన్ వేణుగోపాల్, క్లస్టర్ ఏపీ డి మణికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో జరిగిన ఉపాధి పనుల రికార్డులను పరిశీలించారు. మండలంలో జరిగిన 1748 పనులకు గాను 19.19 కోట్లతో పనులు జరిగే అని తెలిపారు. ఈ పనులలో మేట్ల జరిగిన అవకతవకలలో ఉపాధి కూలీల యొక్క హాజరు దిద్దుబాట్లు, కొలతల్లో తేడాలు గుర్తించారు. అవకతవకలో జరిగిన గ్రామాలలో 12వేల రూపాయలు రికవరీ చేయుటకు ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు అన్ని పంచాయతీలలో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలలో 2000 మందితో పనిచేయించవలసిందిగా తెలియజేశారు. పరిపూర్ణులకు పనిచేసే ప్రదేశాలలో ఎండ దెబ్బకు గురవకుండా పందిరిలు, మంచినీరు సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఫస్ట్ ఎయిడ్ బాక్సులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, ఏపీఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, పాలకవర్గంకు సన్మాన సభ

ఎస్.రాయవరం మార్చి 31 ప్రభాతవార్త



మండలంలోని మంగళవారం పెనుగొల్లు పంచాయతీ పాలకవర్గముకు ఘనంగా సన్మా నించారు. ఐదు సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ సర్పంచ్ నాగ శ్రీదేవితో పాటు వార్డు సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రజలతోపాటు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ, పార్టీ నాయకులు సూర్య నారాయణ, బాబి వార్డు మెంబర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

బుచ్చయ్య పేట మార్చి 31 ప్రభాతవార్త

బుచ్చయ్య పేట మండలం బుచ్చయ్య పేట సెక్షన్ పరిధిలోగల వడ్డాది సబ్ స్టేషన్ గల 11కె.వి బంగారు మెట్ట ఫీడర్ కింద వచ్చు గ్రామాలకు తేదీ 01- 04-2026న లోపూడి, బంగారు మెట్ట, ఎల్‌బి పి.అగ్రహారం, పొట్టి దొరిపాలెం, కోమల్ల పూడి,గంటి కోర్లం,ఎల్ సింగవరం గ్రామాలకు చెట్టు కొమ్మల తొలగింపు పనులు కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు నిలిపివేస్తున్నట్టు నర్సీపట్నం విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ తెలియజేశారు కావున ఈ గ్రామ ప్రజలంతా సహకరించాలని కోరారు.



## పింఛన్లు పంపిణీకి సర్వం సిద్ధం

గొలుగొండ మార్చి 31 ప్రభాతవార్త

మండలంలో ఏప్రిల్ ఫస్టు పింఛన్ పంపిణీకీ అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు తెలిపారు. మండల వ్యాప్తంగా ఎన్ని సామాజిక పింఛన్లు కలిపి 8321 కాగా వీటి నిమిత్తం మూడు కోట్ల 53 లక్షల 50 వేల ఐదు వందలు నగదు ఇప్పటికే బ్యాంకు నుండి విత్ డ్రా చేసి సంబంధిత సిబ్బందికి అప్పగించడం జరిగిందన్నారు. మార్చి నెలలో నూతనంగా పింఛన్లుగా 8 పింఛన్లు వీటిని ఏప్రిల్ ఒకటి నుండి పంపిణీ జరుగుతుందన్నారు. ఉదయం 6:30 నుండి నీ ప్రారంభమవుతుందని, ప్రతి కంపెనీ ప్రదేశాన్ని స్వయంగా సందర్శించి పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్‌కు హారిని

నర్సీపట్నం,మార్చి 31,ప్రభాతవార్త



జూనియర్ ఉమెన్ నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్ కు నర్సీపట్నం ప్రభుత్వ బాలికల హైస్కూల్ విద్యార్థిని సకిరెడ్డి హరిని ఎంపిక య్యారు. ఈ మేరకు ఏప్రిల్ 4 నుంచి 10వ తేదీ వరకు మహారాష్ట్ర నాగాపూర్ లో జరుగు 7వ జూనియర్ మెన్, ఉమెన్ నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్లో 66 కేజీల విభా గంలో ఆంధ్రప్రదేశ్ టీం నుండి పాల్గొననుంది. గత వారం విశాఖ స్వర్ణ భారతిలో జరిగిన స్టేట్ జూనియర్ బాలికల బాక్సింగ్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచినందుకు ఈ అవకాశం లభించింది. ఈ మేరకు హరినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవి.మాధవి, ఫిజికల్ డైరెక్టర్లు కే.రమేష్, ఎస్ఎ పిఈ ఎ.వెంకటలక్ష్మీతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు కే.జనార్దన్, బి.పద్మ, బి.నాగమణి, కే.ఇంద్ర, కే.విజయలక్ష్మీ అభినందించారు. శాప్ కోచ్ అబ్బు శిక్షణలో ప్రతీ రోజు నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో తక్కువ సమయంలో బాగా కష్టపడి నేషనల్‌కు వెళుతున్నట్లు హరిని తల్లిదండ్రులు తెలిపారు.



## కొప్పిశెట్టికి సత్కారం

అడ్డరోడ్డు, ప్రభాతవార్త

మండలంలోని కాగిత గ్రామానికి చెందిన తంశెట్టి కనకేశ్వరరావు ఆధ్వర్యం లో మండలంలోని కాగిత గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ సంద ర్భంగా వైద్యులను సత్కరించడంతోపాటు పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ను ఘనంగా సత్కరించారు. సర్పంచ్ పోతంశెట్టి రాజేష్‌తో పాటు కుటుంబీకులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు ధర్నా




నర్సీపట్నం,మార్చి 31,ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రాజెక్టు కార్యాలయం వద్ద ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్ల సమస్యల పరిష్కరిం చాలని మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కర్కు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, వేసవి సెలవులు, పెండింగ్లో ఉన్న 1810 మినీ వర్కర్స్ ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలని, ఆయాల ప్రమోషన్లో ఉన్న అభ్యంతరాలను పరిష్కరించాలన్నారు. 136 సూపర్వైజర్ల ప్రమోషన్లలో తక్షణమే ఇవ్వాలని, లబ్ధిదారులకు న్యాయమైన సరుకులు అందించాలని, ప్రీ స్కూల్కు తల్లికి వందనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, ప్రాజెక్ట్ లీడర్లు డి.మహాలక్ష్మి, వి.సామ్రాజ్యం, కృష్ణవేణి, వరలక్ష్మి, రేవతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మనోహర హాస్టల్ మేడపై నుంచి పడి యువకుడు మృతి

అచ్చుతాపురం, మార్చి 31, ప్రభాతవార్త



అచ్చుతాపురం మండల కేంద్రంలో ఉన్న మనోహర అను ప్రైవేట్ హాస్టల్ మూడో అంతస్తు నుండి పడి యువకుడు మృతి చెందాడు, విశాఖ జిల్లా ఆనందపురం గ్రామానికి చెందిన అలబాని రామకృష్ణ (22) మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో పడిపోయాడు, చుట్టు ప్రక్కల ఉన్న వారు చూసి 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి దగ్గరలో ఉన్న పవన్ సాయి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు, చికిత్స పొందుతూ సాయంత్రం మూడు గంటల సమయంలో మృతి చెందాడు అని హాస్పిటల్ వర్గాలు తెలిపాయి. మృతుని తండ్రి సూర్యనారాయణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రేషన్ డిపోను సీజ్ చేయాలని తహశీల్దారును ఆదేశించిన సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ శివదత్

పాయకరావుపేట, మార్చి 31, ప్రభాతవార్త



పట్టణంలోని ఎల్ టి కాలనీలో మూడవ నెంబర్ రేషన్ డిపోను వెంటనే సీజ్ చేసి డీలర్ పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సివిల్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ తహసిల్దార్ వి ఎ మహేశ్వరరావును ఆదేశించారు. మంగళవారం 106 కిలోల రాగులు డిపో నుంచి అక్రమంగా తరలిస్తుండగా వార్డు మెంబర్ దేవాది మంగాదేవి, స్థానికులు పట్టుకొని రెవిన్యూ అధికారులు, సివిల్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ లకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న శివదత్, తహసీల్దారు మహేశ్వరరావు, ఆర్ఐ త్రినాధ్ రేషన్ డిపోలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో 106 కిలోల రాగులు, 43 కిలోల షుగర్ తక్కువగా ఉన్నట్టు గుర్తించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ శివదత్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి నిరుపేదలకు రేషన్ డిపోల ద్వారా నిత్యవసర సరుకులు అందిస్తుంటే రేషన్ డీలర్లు ఇలాంటి అక్రమాలకు పాల్పడడాన్ని సహించేది లేదని హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడిన డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడవ నెంబర్ రేషన్ డిపోను వెంటనే సీజ్ చేయాలని తహసీల్దారు మహేశ్వరరావును ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటామని శివదత్ తెలిపారు. ఇదిలాఉండగా అక్రమాలకు పాల్పడిన మూడవ నెంబరు రేషన్ డీలర్ పులగపూరి సింహాచలంను తొలగించి తాత్కాలికంగా రేషన్ డిపో నిర్వహణ బాధ్యతలను పెదరాంబద్రపురం డీలర్ గంపల చిట్టిబాబుకు అప్పగించామని సివిల్ సప్లయి డిప్యూటీ తహసీల్దార్ ఎం గణపతిరావు తెలిపారు.

## బూసిపుట్టు గ్రామంలో 'ఆపరేషన్ వజ్ర ప్రహార్'

ముంచంగిపుట్టు మార్చి 31,ప్రభాతవార్త




ఎంజాయ్ నివారణ లక్ష్యంగా పోలీస్ సోదరులు మరియు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల సరఫరాకు చెక్ పెట్టే దిశగా కార్యాచరణ రూపొందించామని పాడేరు డిఎస్పి ఆర్.అభిషేక్ అన్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్గర్ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో అతి మారు మూల బూసి పుట్టు పంచాయతీ గ్రామంలో మంగళవారం ఆపరేషన్ వజ్ర ప్రహర్ కార్యక్రమాన్ని బూసిపుట్టు గ్రామంలో ప్రజలతో ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ కార్యక్రమం మరియు సైబర్ నేరాలపై అవగాహన, రోడ్ సేఫ్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో వారపు సంతలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాడేరు డిఎస్పి అభిషేక్ మాట్లాడుతూ గంజాయి నివారణే లక్ష్యంగా పోలీసుల సోదాలు మరియు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల సరఫరాకు చెక్ పెట్టే దిశగా కార్యాచరణ రూపొందించామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్ర వ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా మంగళవారం బూసిపుట్టు గ్రామంలో వారపు సంతలో కార్డన్సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రజల వివరాలు, వాహనాల వివరాలు, అనుమానాస్పద వ్యక్తులపై పరిశీలన చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించామని, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించడం జరిగిందన్నారు. సీఐ శ్రీనివాసరావు పెదబయలు ముంచంగిపుట్టు ఎస్సైలు టి వెంకటేష్, పి నాని, ఏపీఎస్పీ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పాడేరులో ప్రజలపై తేనెటీగలు దాడి

పాడేరు,మార్చి31,ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో స్థానికులపై తేనెటీగల దాడి చేశాయి. సోమ వారం రోడ్లపై రాకపోకలు సాగిస్తున్న సుమారు 20 మంది వాహనదారులు, పాదాచారులపై తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేశాయి. హుకుం పేట మండలం సిసాయి పనుకు గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త తన ఐదు నెలల బాబు భర్తతో ద్విచక్ర వాహనంపై పాత బస్టాండ్ నుండి జిల్లా ఆసుపత్రికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా తేనె పట్టు విరిగిపడింది. చుట్టుపక్కలున్న కొంతమంది పై దాడి చేశాయి. బాలింత మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో పాడేరు జిల్లా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. 17 మంది వరకు తేనెటీగల దాడిలో గాయాలు పాలైన వారిని చికిత్స అందించి పంపించారు.

## జోలా పుట్టు రిజర్వాయర్ పరివాహక ప్రాంతంలో 16.45 కోట్ల వ్యాయామంతో వాటర్ ఏరోడ్రోమ్ ప్రాజెక్ట్ నిర్మాణం

**నేడు జోలపుట్టు మత్స్యగెడ్డ పరివాహక ప్రాంతంలో వాటర్ ఏరోడ్రోమ్ ప్రాజెక్టుపై ప్రజా అభిప్రాయ సేకరణ : తాసిల్దార్ భాస్కర అప్పారావు**



ముంచంగిపుట్టు మార్చి 31, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో గల జోలాపుట్టు రిజర్వాయర్ పరివాహక ప్రాంతంలో గల మత్స్యగడ్డ ప్రాంతంలో వాటర్ ఏరోడ్రోమ్ ప్రాజెక్ట్ నుంచేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిందని అందుకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ఏప్రిల్ ఒకటి బుధవారం ఉదయం 11 గంటలకు జోలాపుట్టు గ్రామ సచివాలయంలో నిర్వహించనున్నామని ముంచంగిపుట్టు తహసిల్దార్ భాస్కర అప్పారావు తెలిపారు. భారత ప్రభుత్వం పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ పర్యావరణ చట్టం 1986 కింద విడుదల చేసిన ఈ.ఐ.ఎ నోటిఫికేషన్ ఎస్.ఓ. నెంబర్ 1533 తేదీ 14.09.2006న తదుపరి సర్కులర్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఎయిర్పోర్ట్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీ 16.45 కోట్ల వ్యయంతో సర్వేనెంబర్ 5లో ఈ ప్రాజెక్టును నిర్వహించనున్నారని అందుకు సంబంధించి అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల జోలాపుట్టు గ్రామంలో నిర్వహించనున్న ఈ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రతిపాదన మేరకు నిర్వహిస్తున్నామని కావున మండల ప్రజలు, ప్రతి ఒక్కరూ ఈ ప్రజాప్రయశాకరణ కార్యక్రమానికి హాజరు కావాలని తాసిల్దార్ భాస్కర అప్పారావు, డిప్యూటీ తాసిల్దార్ భాస్కరరావు, వీఆర్వో రమేష్ రెవెన్యూ సిబ్బంది కోరారు.

## ఉపాధి పనుల ప్రగతిలో అలసత్వం వహిస్తే చర్యలు డ్వామా పీడీ విద్యాసాగర్

డుంబ్రిగుడ, మార్చి 31, ప్రభాతవార్త



ఉపాధిహామీ పనుల ప్రగతిలో అలసత్వం వహిస్తే ఎంతటి వారైన చర్యలు తీసుకోవడానికి సహించబోమని డ్వామా పీడీ విద్యాసాగర్ చెప్పారు. మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాల య ఆవరణలో 16వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను మంగళవారం నిర్వహించారు. స్థానిక ఎంపీపీ ఈశ్వరి సమక్షంలో సామాజిక తనిఖీ బృందం జరిపిన 2024 ఐదు సంవత్సరానికి సంబంధించిన పనుల వివరాలను వివరించారు. ఉపాధిహామీ, పం చాయతీరాజ్, గిరిజన సంక్షేమశాఖ, సామాజిక పింఛన్లపై సామాజిక తనిఖీల వి వరాలతో ప్రజా వేదికను నిర్వహించారు. 2024-25మార్చి 31వరకు జరిగిన పనులపై సమగ్ర వివరాలతో ప్రజా వేదికలో పొందు పరిచారు. 2024-25ఆర్థిక సంవత్సరంలో వేతన రూపంలో రూ.2946కోట్లు, మెటిరియల్ రూపంలో రూ.74 21లక్షలతో కలిపి రూ.30.20కోట్లు జరగగా, పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.2.98కోట్లు, గిరిజన సంక్షేమశాఖ ద్వారా రూ.14 68కోట్లతో జరిగిన పనులపై సమగ్రంగా తనిఖీ బృందంతో ప్రజా వేదికను నిర్వహించడం జరిగిందని, ఆయన తెలిపారు. జాబ్ కార్డు కలిగిన ప్రతిఒక్క లబ్దిదారుడికి పనులు కల్పించాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఉప ఎంపీపీ అనందరావు, ఏపీడీ పవనకుమార్, ఎంపీడీఓ విశ్వనాథ్, ఏపీవోలు సంగంనాయుడు, దొరబాబు, గిరిజన, పంచాయతీరాజ్ శాఖల అధికారులు అజయ్కుమార్, అభిషేక్, ఎన్ఆరజీఎస్ సిబ్బంది ఉపాధిహామీ వేతనదారులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి..

**అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం.. జర్రెల గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం**

**నూతన రోడ్డును శంకుస్థాపన చేసిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం**



ముంచంగిపుట్టు,మార్చి 31,ప్రభాతవార్త

రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించి నాణ్యమైన రోడ్డును నిర్మించి ప్రజలకు అందించాలని గుత్తిందారులకు అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం సూచించారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం,జర్రెల గ్రామపంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే రేగం. మత్స్య లింగం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా నూతనంగా 10 లక్షల రూపాయలతో ఆధునిక అంగులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని వైసీపీ నేతలతో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం జర్రెల గ్రామం నుండి మండిభ గ్రామం వరకు1 కోటి 40 లక్షల రూపాయలు, పంచాయితీ రాజ్ నిధులతో కొత్త రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ గతంలో గ్రామపంచా యతీ కార్యలయాలు ఉండేవి కాదని,అంగన్వాడి భవనాలు ఉండేవి కాదని పాఠశాల ఉండి ఆయా పాఠశాలకు భవనాలు ఇప్పటికీ చాలా మారుమూల గిరిజన ప్రాంతాల్లో లేవని అన్నారు. పాడేరు ఐటిడిఏ పరిధిలో ఉండే పాఠశాలకు సుమారు 168 పాఠశాలలకు భవనాలు లేవని,కనీస సౌకర్యాలు లేనప్పుడు గిరిజన విద్యార్థులకు చదువు ఎలా అందుతుందని అన్నారు. గ్రామ సచివాలయాలు వ్యవస్థ అనేది మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయంలో,ప్రతి పంచాయతీకి లేదా రెండు పంచాయతీలు కలిపి ఒక గ్రామ సచివాలయ కార్యాలయం ఏర్పాటు చేశారని అన్నారు.వైసీపీ ముంచంగి పుట్టు మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు.వైసీపీ పెదబయలు మండల పార్టీ అధ్యక్షుడు మజ్జి చంద్రు బాబు,ముంచంగి పుట్టు మండలం ఎంపీపీ సభ్యురాలు అరిసెల సీతమ్మ,జర్రెల గ్రామపంచాయతీ సర్పంచ్ బోరగం భాగ్యవతి,ఏనుగు రాయి గ్రామ పంచాయతీ సర్పంచ్ సిరగం నరసింగ రావు,సుజన కోట గ్రామపంచాయతీ సర్పంచ్ వేంగడ రమేష్, పెదగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ మండి బాబురావు, ఎంపీటీసీ సభ్యులు మజ్జి సుబ్బమ్మ,వైసీపీ అరకు నియోజకవర్గం కల్చరల్ వింగ్ అధ్యక్షుడు కొండల రావు,మండల ఉపాధ్యక్షులు సుబ్బారావు ,మండల ప్రధాన కార్యదర్శిలు ముక్కి. రాంప్రసాద్,గొల్లూరి సన్యాసిరావు, మండల నాయకులు పాపారావు, రాజారావు, రాం ప్రసాద్,కూడ దాసు, పులి రాజు, దేవ, నైకం సురేష్, ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి

డుంబ్రిగుడ, మార్చి: 31, ప్రభాతవార్త



పండుగను ఆనందంగా అశ్వదిద్దామని ఒకరు, మరోకరు బందువుల ఇంటి నుంచి స్వగ్రామానికి బయలుదేరి వస్తున్న క్రమంలో ఎదురెదురుగా వస్తున్న రెండు దీక్షక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో గాయాలుపాలై తనువు చాలించిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని గోరాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలోని ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ఆంధ్ర రోడ్డులో సోమవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. దీనికి సంబంధించి స్థానిక ఎస్సై సురేష్ తెలిపిన వివరాలు అరకులోయ మండలం మాదల పంచాయతీ తోటవలస గ్రామానికి చెందిన కిల్లో జోషఫ్ (23) అనే గిరిజన యువకుడు బంధువుల ఇంటి నుంచి స్వగ్రామానికి బయలుదేరగా, హుకుంపేట మండలం గడుగుపల్లి గ్రామానికి చెందిన మువ్వల శ్రీను (28) అనే యువకుడు తోటి స్నేహితుడుతో చటువాలో జరుగుతున్న పండుగను చూసేందుకు బయలుదేరారన్నారు. గోరాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలోని కిలోమీటరు దూరంలో రాత్రివేల రెండు బైకులు బలంగా ఢీ కొన్నాయని చెప్పారు. సంఘటన స్థలంలో శ్రీను అక్కడిక్కడే మృతి చెందగా, కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న జోషపు అంబులెన్స్లో తరలిస్తుండగా మార్గ మధ్యలోని యండపల్లివలసలో ఆయన మృతి చెందారని అన్నారు. మరొకరు గాయాలతో ఉండగా ఆసుపత్రిలో చేర్పించడం జరిగిందన్నారు. మృతదేహాలను అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి పంచనామ నిర్వహించి మృతుల కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు

## పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలి..!

**మండల టిడిపి ఎస్టీ సెల్ కార్యదర్శి బండెని సన్యాసిరావు డిమాండ్**




కొయ్యూరు మార్చి 31 ప్రభాతవార్త

ఏప్రిల్ 2 తో పదవీకాలం ముగుస్తుండడంతో మండలంలోని పలు పంచాయతీల సర్పంచులు స్థానిక పంచాయతీ కార్యదర్శులతో కుమ్మక్కై ఆదరాబాద రాగా పంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నట్టు తెలుస్తోందని మండల టిడిపి ఎస్టీ సెల్ కార్యదర్శి బండెని సన్యాసిరావు ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇంతవరకు గ్రామాలలో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడానికి తాత్సారం చేసిన కొంతమంది సర్పంచులు, ఇప్పుడు అవే పనులు జరగకపోయినా జరిగినట్టు చూపిస్తూ నిధులు డ్రా చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కొన్ని పంచాయతీలలో గతంలో చేసిన పనులను కూడా కొత్తగా చూపించి నిధులు డ్రా చేయడానికి ప్రయత్నించినట్టు తెలిసిందన్నారు. నిధుల దుర్వినియోగానికి అవసరం లేని రోడ్లు, తదితర పనులను ఇప్పటికిప్పుడు ప్రారంభించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా వీధిలైట్లు, మంచినీటి బోర్లు పనులు పై అధికారులు నిఘా పెట్టాలన్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి , గత నెల రోజులుగా పంచాయతీల నుండి విత్ డ్రా చేసిన నిధులపై ప్రత్యేక విచారణ నిర్వహించి, నిగ్గు తేల్చాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్టు బండిని సన్యాసిరావు హెచ్చరించారు.

## అంగన్వాడి కార్యకర్తలు, సహాయకురాలు పోస్టులు భర్తీకు దరఖాస్తుల ఆహ్వానం

**ఐసిడిఎస్ సిడిపిఓ యు విమల కుమారి**



ముంచంగిపుట్టు, మార్చి 31, ప్రభాతవార్త

సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం (ఐసిడిఎస్ ప్రాజెక్ట్) అల్లూరి జిల్లా పాడేరు కార్యాలయం నుండి అంగన్వాడి కార్యకర్తలు- 2,పీఎం జన్మన్ సహాయకు రాలు- 3,అంగన్వాడి సహాయకురాలు-33, మొత్తం 38 పోస్టులు భర్తీ చేసేందుకు మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ముంచంగిపుట్టు మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలు సహాయకురాలు పోస్టులు భర్తీ చేసేందుకు అర్హులైన ఎస్టి అభ్యర్థుల నుండి దర ఖాస్తులు కోరుతున్నామని ఐసిడిఎస్ సిడిపిఓ, యు.విమల కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1- 04-2026 నుండి 15- 04-2026 సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు అందించేందుకు అవకాశం కల్పించారన్నారు. అభ్యర్థులు పదోతరగతి పాసై ఉండాలని అదే గ్రామంలో స్థానికులై వివాహం జరిగి ఉండా లన్నారు. అభ్యర్థులు1- 07- 2020 నాటికి 21 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాల లోపు ఉండవలెనని ఆమె పేర్కొన్నారు. అర్హత కలిగి 21 సంవత్సరాలు నిండిన అభ్యర్థులు లేనప్పుడు 18 సంవత్సరాలు నిండిన అభ్యర్థులు దరఖాస్తులు పరిశీలించబడుతుందని ఆమె తెలిపారు. అభ్యర్థుల దరఖాస్తులు పోస్ట్ ఆఫీస్ ద్వారా గాని లేదా మండల కేంద్రం ఐసిడిఎస్ కార్యాలయంలో వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాల కొరకు ఐసిడిఎస్ ప్రాజెక్టు మున్సిపల్ వారిని సంప్రదించాలని ఆమె తెలిపారు. పోస్టుల ఖాళీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అంగన్వాడి సహాయకురాలు పీఎం జన్మన్ పథకం ద్వారా గొడ్డిపుట్టు, ఎం.బాదిపుట్టు, ముంజగూడ, అంగన్వాడి కార్యకర్తలు, జోడిగుమ్మ, పట్నపడాల్ పుట్టు, అంగన్వాడి సహాయకురాలు, అత్తికల్లు, జబడ, మినుముల పుట్టు, వరుకుగుమ్మి, బలడ, సొలగంపుట్టు, పిల్ల గండువ, తాంగుల, జి సిరగంపుట్టు, గరం, కోజిరిగూడ, దాసరిపుట్టు, లబడ పుట్టు, అలబీరు, ఆసరాడ, వలయిబీరు, మురళిపుట్టు, కుజబంగి, సరియాపల్లి, వందనపల్లి, డి కుమడ, పొర్లు బంధ, గతుమలడ, గలగండ, తోట పుట్టు,దముకిలాడి, కే కొత్తూరు, గిద్దుల పుట్టు, సిరగంపట్టు, తుమ్మిడి పుట్టు, గుర్రలబయిలు అంగన్వాడి కేంద్రాలలో పోస్ట్ ఖాళీలు ఉన్నాయన్నారు.

1skl13:1skl13.qxd 31-03-2026 22:44 Page 1



## జిల్లాలో తక్షణమే ఐటీడీఏ ఏర్పాటు చేయాలి : సీపీఎం



కొత్తూరు, మార్చి 31 ప్రభాతవార్త : జిల్లాలో గిరిజనుల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం తక్షణమే జిల్లాలో ఐటీడీఏను ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. కొత్తూరు మండలం గొట్టిపల్లిలో మంగళవారం పర్యటించిన సందర్భంగా వారు గిరిజనులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో జిల్లాకు ఐటీడీఏ మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం ఎప్పుడు నెరవేరుస్తుందో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేయాలని కోరారు. జిల్లాలో ఐటీడీఏ లేకపోవడం వల్ల గిరిజనులు తీవ్రమైన దోపిడీకి గురవుతున్నారని, వారి సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నిమ్మక అప్పన్న, సుంకయ్య, రామారావు, గణపతి, ధర్మారావు, మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

కంచిలి, మార్చి 31 ప్రభాతవార్త: ప్రైవేట్ పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని మకరాంపురం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మంగళవారం కంచిలి మండలం మకరాంపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వినూత్న చైతన్య కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెయ్యిల హరికృష్ణ, ఉపాధ్యాయులు దుద్ది బాలరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి ఇంటిని సందర్శిస్తూ తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా సంభాషించింది. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యా ప్రమాణాలు, ఆధునిక బోధన పద్ధతులు, డిజిటల్ తరగతులు, విద్యార్థులపై చూపుతున్న వ్యక్తిగత శ్రద్ధ వంటి అంశాలను వివరించి అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి ప్రతిభను వెలికితీయడమే మా లక్ష్యం. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు అందుబాటులో ఉండటంతో పాటు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా బోధన కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి బడిని బలోపేతం చేయడంలో భాగస్వాములు కావాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి బెహరా, బొడ్డ స్వరూప, ప్రగడ భార్గవి, మల్లార్పు భవాని, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మల్ల సుందరరావు, అంగన్వాడీ టీచర్ సుజాత రౌళో, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే కూన పర్యటన వివరాలివే..

ఆమదాలవలస, మార్చి 31 (ప్రభాతవార్త): ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ బుధవారం ఆమదాలవలస మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని రాష్ట్ర కాలింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ మంగళవారం తెలిపారు. ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామంలో ఉదయం 8 గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. కొరపాం గ్రామంలో ఉదయం 11 గంటలకు సీసీ రోడ్లను ప్రారంభిస్తారు. అనంతరం ఆమదాలవలస మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారు. వంజంగిపేట గ్రామంలో మధ్యాహ్నం 3 గంటలకు గ్రామీణ నీటి సరఫరా పథకాన్ని ప్రారంభిస్తారు. తోటాడలో సాయంత్రం 4 గంటలకు సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమంలో అధికారులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ




పాతపట్నం, మార్చి 31 ప్రభాతవార్త: స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను మంగళవారం సాంఘిక సంక్షేమ గురుకుల జిల్లా సమన్వయ అధికారి వై.యశోద లక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలోని పలు విభాగాలను పరిశీలించి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు ప్రముఖ పాత్ర పోషించాలని ఆమె సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించేలా వారిని తీర్చిదిద్దాలని, చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థుల భోజనశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు వండి పెడుతున్న భోజన పదార్థాలను స్వయంగా పరిశీలించి రుచిచూశారు. వంటకు వాడుతున్న నిత్యావసర సరుకులు మరియు కూరగాయలను నిశితంగా పరిశీలించి, విద్యార్థులకు ఎల్లప్పుడూ నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించాలని సిబ్బందికి స్పష్టం ఆమె చేశారు. ఈ పర్యటనలో భాగంగా పదో తరగతి విద్యార్థులతో ఆమె ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పదో తరగతి పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉండే వివిధ రకాల పైచదువుల అవకాశాలు, భవిష్యత్తులో ఎంచుకోగల వివిధ రంగాల గురించి వారికి కూలంకషంగా వివరించారు. లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని విద్యార్థులకు యశోద లక్ష్మి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బి.భార్గవి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశు సంవర్ధక రంగమే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక : ఎమ్మెల్యే




రణస్థలం, మార్చి 31 (ప్రభాతవార్త): గ్రామీణ ప్రాంతాల్లో పశు సంవర్ధక రంగం అభివృద్ధి చెందితేనే రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడు తుందని, అందుకే కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టిసారించిందని ఎచ్చెర్ల శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం మండలం దేరసాంలో ఎచ్చెర్ల వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గత వైసీపీ ప్రభుత్వం పాడి రంగాన్ని పూర్తిగా విస్మరించిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆగిపోయిన పశు సంవర్ధక పథకాలను పునరుద్ధరించిందని తెలిపారు. ప్రభుత్వం నిలిపివేసిన రూ.150కోట్ల రూపాయల పశువుల ఇన్సూరెన్స్ బకాయిలను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో ఎన్డీయే ప్రభుత్వం విడుదల చేసి రైతులకు అండగా నిలిచిందని కొనియాడారు. పాడి రైతులకు ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సదుపాయాలను, బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నిడగంట్ల పద్మ, వైస్ చైర్మన్ బురాడ రమణ, కూటమి నాయకులు పిసిని జగన్నాథం నాయుడు, డీజీఎం ఆనందరావు, ఎంపిటిసీ దన్నాన వంశీ, మండపాక కనకారావు, రౌతు శ్రీనివాసరావు, వద్దాది శ్రీనివాసరావు, కొత్తకోట్ల సత్యం, పశు సంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం




పాతపట్నం, మార్చి 31 ప్రభాతవార్త : ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం, పాతపట్నంలో వెలసియున్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి దేవస్థానంలో ఏర్పాటు చేయనున్న నిత్య అన్నదాన కార్యక్రమం కొరకు స్థానిక రత్నాలపేటకు చెందిన భక్తులు శాసనపురి గోపికృష్ణ 1,01,116 రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేతుల మీదుగా ఆలయ కమిటీ ఛైర్మన్ అక్కంద్ర సన్యాసిరావుకి ఈ విరాళాన్ని అందజేశారు. గోపి కృష్ణకు ఎమ్మెల్యే గోవిందరావు, ఆలయ కమిటీ ఛైర్మన్ అక్కంధ్ర సన్యాసిరావు, కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. అలాగే మరింత మంది భక్తులు ముందుకు వచ్చి నిత్య అన్నప్రసాద కార్యక్రమానికి, ఆలయ అభివృద్ధి పనులకు సహకరించి అమ్మవారి సేవలో పాలుపంచుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## వల్లేవలసలో జిల్లా స్థాయి బలప్రదర్శన పోటీలు



సంతబొమ్మాళి, మార్చి 31 ప్రభాతవార్త: శ్రీరామ నవమి సందర్భంగా వల్లేవలస శ్రీచిన్మయానంద స్వామి ఆలయం వద్ద బలప్రదర్శన పోటీలు ఉత్సాహంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు వెయిట్ లిఫ్టింగ్ పురుషులు, మహిళలు, తీతసం గిడి, ఈడుపుసం గిడిలో హోరాహోరీగా తలబడి క్రీడావాతావరణాన్ని కల్పించారు. పోటీలను తిలకించేందుకు క్రీడాభిమానులు, పరిసర గ్రామ ప్రజలు తరలి వచ్చి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. వల్లేవలస శ్రీచిన్మయానంద ఆశ్రమ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, పరిసర ప్రాంత గ్రామపెద్దలు సహాయ సహకారాలతో నిర్వహించబడ్డాయి. పోటీలకు మాజీ జాతీయ వెయిట్ లిఫ్టర్ పిలక ధనుంజయకుమార్ మాస్టర్ వ్యవహరించారు. గెలుపొందిన క్రీడాకారులకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రెడ్డి అప్పన్న, గూట్ల మల్లేశ్వరరావు, సర్పంచ్ వడ్డీవాడ, సూరిబాబు మాస్టర్, సచ్చిదానందస్వామి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, కటారి పురుషోత్తం కుటుంబ సభ్యులు, ప్రజలు, పరిసర ప్రాంత గ్రామపెద్దలు ఆధ్వర్యంలో బహుమతి ప్రధానం జరిగింది.

## సర్పంచ్‌లకు సన్మానం



ఇచ్ఛాపురం మార్చి 31 ప్రభాతవార్త: ఏప్రిల్ 2తో పదవీ కాలం పూర్తి చేసుకున్న సర్పంచ్‌లను మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఎంపిడిఓ ప్రభాకరరావు ఆధ్వర్యంలో ఎంపిపి బోర పుష్ప అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు కారంగి మోహన్ రావు, దక్కత ఢిల్లీరావు, దక్కత ఏకాంబరిదేవి, పిఏసీఎస్ అధ్యక్షుడు పేదిని బాబ్జి, ఏ ఓ రామారావు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోపింటి పద్మనాభం, వైస్సార్సీపీ మండల అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పంచాయతీ వేలం పాట

వీరఘట్టం, మార్చి 31 ప్రభాతవార్త : స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం పలు షాపులకు, డైలీ మార్కెట్లకు నిర్వహించిన వేలంపాట ప్రశాంతంగా జరిగింది. అంబేద్కర్ జంక్షన్‌లోని ఆరు షాపులకు గాను ఐదు షాపులకు వేలం పాటను నిర్వహించారు. రెండో నెంబర్ షాపుకు ఎవరు రానందున ఖాళీగా ఉంది. అలాగే 9, 10 ప్లాట్లు కూడా వేలం పాట జరిగింది. అలాగే కొత్త బస్టాండ్ ఆవరణలో ఎనిమిది షాపులకు గాను ఒక షాపుకు మాత్రమే వేలంపాట జరగగా ఏడు షాపులకు ఎవరు ముందుకు రాని కారణంగా ఖాళీగా ఉన్నాయి. అలాగే 9, 10 ప్లాట్‌లకు వేలంపాట జరగగా, డైలీ మార్కెట్, బస్సు కార్ స్టాండ్‌లకు కూడా వేలం పాట ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వెంకటరమణ ఈవో సిహెచ్ కూర్మినాయుడు, పంచాయతీ సభ్యులు సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లి ఆలయ అభివృద్ధి పనులపై మంత్రి సూచన



కోటబొమ్మాళి, మార్చి 31, ప్రభాతవార్త: మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలో వేంచేసియున్న శ్రీ కొత్తమ్మతల్లి వారి ఆలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరైన విషయం విదితమే. మంగళవారం సాయంకాలం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజ రాపు అచ్చెన్నా యుడును కొత్తమ్మతల్లి ఆలయ కార్యనిర్వహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ మంత్రి క్యాంపు కార్యాలయం నిమ్మాడలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ముందుగా మంత్రికి అమ్మవారి చిత్రపటాన్ని ఈవో అందజేసి దుశ్శాలువతో సత్కరించారు. ఆలయ అభివృద్ధి పనులు గూర్చి మంత్రి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.



## గట్టి భానుకు సన్మానం

సంతకవిటి, మార్చి 31 ప్రభాతవార్త: మండలంలో సంతకవిటి గ్రామ సర్పంచ్‌గా గత ఐదు సంవత్సరాలుగా పదవిని పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ సిబ్బంది మంగళవారం గట్టి భానుబాబుకి ఘనంగా కృతజ్ఞత పూర్వకంగా దుశ్శాలువతో పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## చల్లా వెంకటరమణకు ఘన సత్కారం



సీతంపేట, మార్చి 31 ప్రభాతవార్త: సీతంపేట ఐటిడిఏ ఇంజనీరింగ్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన చల్లా వెంకట రమణ పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఐటిడిఏ మీటింగ్ హాల్లో ఘనంగా మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు మాట్లాడుతూ వెంకటరమణ చాలా నిబద్ధతతో, నిజాయితీతో పనిచేసేవారని అన్నారు. అందరితో కలిసి మెలిసి ఉంటూ తన పనిని తాను చేసుకునేవారని అన్నారు. రిటైర్‌మెంట్ అనంతరం తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఈఈ రమాదేవి, పీహెచ్‌ఓ ఎస్.వి.గణేష్, ఏవో సునీల్, డిఈ నాగభూషణ్, రాజు సిమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ఏజెన్సీ తీరుకు నిరసనగా హొటళ్ల బంద్




ఇచ్ఛాపురం, మార్చి 31 ప్రభాతవార్త: స్థానిక గ్యాస్ ఏజెన్సీ తీరుకు నిరసనగా ఇచ్ఛాపురం పట్టణంలో మంగళవారం హోటళ్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లు సామూహికంగా బంద్ చేశారు. కమర్షియల్ సిలెండర్‌లు పంపిణీ చేయకపోవడంతో స్వేచ్ఛావతి హోటల్ ఓనర్ల యూనియన్ ఆధ్వర్యంలో బంద్ చేయడంతో ప్రజలు, ఉద్యోగులు, రోగులు, ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. టీ షాపులు, టిఫిన్ షాప్‌లు, భోజనం హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లు మూతపడ్డాయి. నెల చివరి రోజు కావడంతో ప్రజలు భోజనం దొరకక ఇబ్బంది పడ్డారు.

## సీతారామస్వామి ఆలయానికి ఇత్తడి దీప స్థంభం వితరణ



కంచిలి, మార్చి 31 ప్రభాతవార్త : మండల కేంద్రం రైల్వే స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మించిన సీతారామస్వామి దేవాలయానికి ప్రముఖ వ్యాపారవేత్త కిల్లంశెట్టి మోహన్‌రావు రెండు ఇత్తడి భారీ దీప స్తంభాలను సోమవారం విరాళంగా అందజేశారు. సుమారు 18 వేల రూపాయల వ్యయంతో ప్రత్యేకంగా తయారు చేయించిన ఈ దీప స్తంభాలను ఆయన ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఆలయ ఆధ్యాత్మిక వైభవాన్ని పెంపొందించడంతో పాటు సౌకర్యాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఇప్పటికే అన్ని రకాలుగా అందించిన విరాళాలతో పాటు దీప స్తంభాల కూడా అందించినట్లు మోహన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఆయన సేవా భావాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జగదీష్ పట్నాయక్, లోళ్ళ సూర్యనారాయణ, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే సుస్థిర సాగు



కొత్తూరు, మార్చి 31 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని స్థానిక జేడీ కార్యాలయ ఎఫ్టీసీ వేదికగా ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం ఘనంగా ముగిసింది. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (డి.పి.ఎం) పూజారి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. శిక్షణ అనంతరం మండల స్థాయిలో ఈ సాగు పద్ధతులను ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే విషయంపై ఏడీఏలు, ప్రాంతీయ అధికారులు మరియు ప్రకృతి వ్యవసాయ అధికారులు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కొత్తూరు డివిజన్ ఏడీఏ రాజ్ గోపాల్ మాట్లాడుతూ తమ డివిజన్ పరిధిలో పీఎండీఎస్ పద్ధతిని ప్రోత్సహించేందుకు అవసరమైన కిట్లను రాయితీ రూపంలో అందిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున, రైతులు నీటి ఎద్దడిని తట్టుకొనే పంటలను ఎంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ధనుంజయరావు, ఐటిడిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ స్వర్ణలత, ఏడీఏలు మధు, శ్రీనివాస్, ప్రాంతీయ అధికారులు ప్రకాష్, హేమసుందర్‌తో పాటు ఉద్యానవన అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమమైన విద్య





ఆమదాలవలస, మార్చి 31 (ప్రభాతవార్త): ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమమైన విద్య అందిస్తుందని, బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ఆమదాలవలస మండల విద్యాశాఖాధికారి రాములు తెలిపారు. మండలంలోని వంజంగి గ్రామంలో ప్రధానోపాధ్యాయులు ఉషారాణి ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ బడుల్లో విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వంజంగి గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఉత్తమమైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు చదువును అందించడం జరుగుతుందన్నారు. అన్ని రకాల వసతులు కల్పిస్తూ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్యను పెంచేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టివిటి భాస్కరరావు, పూజారి రాధాకృష్ణ, సనపల సుధాకర్, జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిమాను గోడపత్రికను ఆవిష్కరించిన మంత్రి అచ్చెన్న



కోటబొమ్మాళి, మార్చి 31 ప్రభాతవార్త : హరిశ్చంద్రపురం గ్రామంలో ఏప్రిల్ 20 నుంచి 28 వరకు నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ గ్రామదేవత అనిరితల్లి సిరిమానోత్సవ మహోత్సవానికి సంబంధించిన గోడపత్రికను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువకులు, కమిటీ సభ్యులు ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. మంత్రిని కలిసిన వారిలో టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు, హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ పూజారి శైలజ, సత్యన్నారాయణ, లింగుబెరే రామప్పాడు, దోకి రమణ మూర్తి, దోకి రవి తదితరులు ఉన్నారు.



# శ్రీకాకుళం వార్త

## అంగన్‌వాడీ కేంద్రానికి జారుడు బల్ల, ఉయ్యాల వితరణ



సంతబొమ్మాళి, మార్చి 31, ప్రభాతవార్త : బోరుభద్రలో చమల్లా తస్వీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా స్థానిక అంగన్వాడీ కేంద్రానికి ఒక జారుడు బల్ల, పిల్లలు ఆడుకునే ఉయ్యాల గిఫ్ట్‌గా అందించారు. ఈ సందర్భంగా కేంద్రంలో పిల్లలు సమక్షంలోనే తస్వీ కృష్ణ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం, కేక్ కట్ చేసి తోటి పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పిల్లలు తల్లిదండ్రులు మాట్లాడుతూ చిన్నపిల్లలకు ఉపయోగపడే వస్తువులు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ విధంగా ఏదైనా మంచి కార్యక్రమం చెయ్యడానికి అవకాశము కల్పించిన భగవంతునికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ సిబ్బంది గోవిందరావు, భవాని అంగన్వాడీ సిబ్బంది జలజ, సూర్యకుమారి, ఆశా సహాయకురాలు వాణి, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ధ్యేయం : అచ్చెన్న



కోటబొమ్మాళి, మార్చి 31 ప్రభాతవార్త : ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నందిగాం, టెక్కలి మండలాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజల నుంచి వినతులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా దర్బార్‌కు వచ్చిన వినతుల్లో అత్యధికంగా భూమి సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన తప్పిదాల వల్ల, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య కారణంగా అనేకమంది పేదల భూములు ఇతరుల పేర్లకు మార్పిడి అయ్యాయి. బాధితులకు న్యాయం జరిగేలా రెవెన్యూ అధికారులతో మాట్లాడి ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం జరిగేలా చేస్తామని తెలిపారు. మౌలిక సదుపాయాలకు పెద్దపీట గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇందులో భాగంగా రహదారుల నిర్మాణం, గ్రామాల్లో సీసీ రోడ్లు లేని గ్రామం ఉండకూడదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యత విద్య, వైద్యం మరియు ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని, సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శక పాలన అందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు. సమస్య ఏదైనా సరే, నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని ప్రజలకు భరోసా ఇచ్చారు.

## బాలబాలికల స్వీయరక్షణే శక్తి టీమ్ లక్ష్యం



కోటబొమ్మాళి, మార్చి 31 ప్రభాతవార్త : బాలబాలికల స్వీయ రక్షనే శక్తి టీం ప్రధాన లక్ష్యమని కోటబొమ్మాళి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కిల్లి గణేష్ అన్నారు. మంగళవారం కోటబొమ్మాళి శ్రీనివాస ఏ.పీ.ఆర్జే.సీ కోచింగ్ సెంటర్, పాత పోస్ట్ ఆఫీస్ భవనంలో శక్తి టీం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బాలబాలికలు వారి యొక్క స్వీయ రక్షణ నిమిత్తము, ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు వారికి సహాయంగా పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్ గూర్చి, నేషనల్ హైవే మరియు రూరల్ రోడ్లపై ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్లు ధరించాలని, విధిగా లైసెన్స్ తీసుకోవాలని, మైనర్లు డ్రైవింగ్ చేయడం నేరం, ప్రమాదాలు చెప్పి రావు గనక, మద్యం సేవించి వాహనం నడుపుట ప్రమాదం, హెల్మెట్లు ధరించడం వలన ఉపయోగాలు గూర్చి ఎవేర్నెస్ ప్రోగ్రాం, నేషనల్ హైవే హెల్ప్ లైన్ నెంబర్ 1033, పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్ 181, 112, 1091, నెంబర్లు యొక్క వినియోగం గూర్చి, వేధింపులు గృహహింస, ఫోక్సో కేసులు అంతేకాకుండా 1930 సైబర్ మోసానికి గురైనట్లయితే ఈ నెంబర్ మరియు మారకద్రవ్యాలు సరఫరా వినియోగం కోసం 1972 (యాంటీ డ్రగ్స్), 1098 బాల్య వివాహాలు, బాల కార్మికుల కొరకు విద్యార్థులకు తెలియపరచడం జరిగింది. కార్యక్రమం నందు టెక్కలి హెడ్ కానిస్టేబుల్ ఎం.గిరిధర్, కోటబొమ్మాళి హెడ్ కానిస్టేబుల్, కె.గణేష్, మహిళా కానిస్టేబుల్స్, ఎం.చామంతి, ప్రిన్సిపాల్ దేవాది శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్



రణస్థలం, మార్చి 31 (ప్రభాత వార్త): మండల కేంద్రం, రణస్థలం పంచాయతీలో గల రూ.40 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన ఐదు సీసీ రోడ్లను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్స్ అధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ప్రజల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పనకై కృషి చేస్తోందన్నారు. పంచాయతీ పరిధిలోని అంతర్గత రహదారుల నిర్మాణంతో ప్రజలకు రవాణా కష్టాలు తీరుతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి బానోజీ నాయుడు, కూటమి నాయకులు పిషిణి జగన్నాథం నాయుడు, డిజిఎం ఆనందరావు, మండపాక కనకారావు, మజ్జి పండు, కెల్ల హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కలిశెట్టికి అభినందనలు తెలిపిన గ్రామీణ వైద్యుల సంఘం



రణస్థలం, మార్చి 31 ప్రభాతవార్త : గ్రామీణ వైద్యుల సేవలను వెలకట్టలేమని వారికి కమ్యూనిటీ పారామెడిక్స్ సిబ్బందికి కమ్యూనిటీ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్లుగా ప్రభుత్వం గుర్తింపుని ఇవ్వాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు న్యూఢిల్లీ లోకసభలో రూల్ 377 కింద నోటీస్ ఇచ్చిన కోరడంపై ఎచ్చెర్ల నియోజక వర్గం రణస్థలం ఏరియా గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు గురజాపు రాము ప్రధాన కార్యదర్శి కొత్తకోట సింహాద్రి నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఎంపీ కలిశెట్టికి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం వారు స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సేవలను ఎంపీ గుర్తించి గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వీరికి శిక్షణ నైపుణ్య అభివృద్ధి కల్పించి వారి జీవనోపాధి సాగే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోని ఆదుకోవాలని పార్లమెంట్‌లో తెలియజేయడం పట్ల ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అభినందనలు తెలిపారు.

## పాతపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా దాలయ్య




పాతపట్నం, మార్చి 31 ప్రభాత వార్త : పాతపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా రెండవ సారి ఉర్లాన దాలయ్యను అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే జనరల్ సెక్రటరీగా రెండోసారి మద్దిలి రమణను, ఉపాధ్యక్షులుగా గొంటి రామ్మోహన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాయింట్ సెక్రటరీగా గంగు కామేశ్వరరావు, స్పోర్ట్స్ సెక్రటరీగా లకలాపు యుగంధర్, ట్రెజరర్‌గా ముల్లు రామారావు, లైబ్రేరియన్‌గా ఏనుగుతల చంద్రభూషణ్, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లుగా సలాన దండాసి, మెట్ట రామారావు, గేదెల సూర్యారావు, బుద్ధుల ఈశ్వర సత్యన్నారాయణ, రౌతు సూర్య ప్రకాశరావు, పద్ద అప్పలనాయుడులు ఎన్నుకోబడ్డారు. కార్యక్రమంలో లాయర్లు సంపతిరావు రవికుమార్, చెంచల రామకృష్ణ, బాడాన వెంకటప్పల నాయుడు, శిస్టు షణ్ముఖరావు, కుర్మాపు రామారావు, దుంపల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

